క్లుప్తంగా

నేడు సర్వాయి పాపన్న జయంతి

భూపాలపల్లి రూరల్: జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలంలో నేడు (ఆదివారం) ఉదయం 10 గంటలకు సర్దార్ సర్వాయి పాపన్న జయంతి నిర్వహించనున్నట్లు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి శైలజ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలోని ప్రజాప్రతినిధులు, అధికారులు, గౌడ సంఘ సభ్యులు, ప్రజలందరూ హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

21న కార్మికుల ధర్నా



కాళేశ్వరం: రాష్ట్ర మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ సీఐటీయూ పిలుపు మేరకు ఈనెల 21న హైదరాబాద్‌లోని విద్యాశాఖ కమిషనర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్నట్లు మండలంలోని మధ్యాహ్న భోజన కార్మికులు అన్నారు. మహదేవపూర్ మండల కేంద్రంలో శనివారం వారు మాట్లాడుతూ.. ధర్నాకు ప్రతి ఒక్కరూ తరలిరావాలని తెలిపారు. తమ సమస్యల పరిష్కారానికి ధర్నా చేస్తున్నట్లు పేర్కొన్నారు.

సౌగంధిక అవార్డుకు ఎంపిక



మల్హర్: మండలంలోని అన్సాన్‌పల్లి గ్రామానికి చెందిన బానోతు రాజు నాయక్ దివ్యల కూతురు అలకానంద కరీంనగర్‌లో ఆర్యాణి సకల కళా వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి నృత్య కళా పోటీలలో కళానత్యాన్ని ప్రదర్శించింది. కాగా ఈ ప్రదర్శనతో సౌకంధిగా పురస్కర అవార్డుకు ఎంపికై ంది. ఇటీవల భరత నాట్యంలో గౌతమి నంది అవార్డు కూడా అందుకుంది. సెప్టెంబర్ 8న కరీంనగర్ ఫిలిం భవన్‌లో నిర్వహించే జాతీయ స్థాయి ప్రదానోత్సవంలో సౌగంధిక పురస్కార అవార్డును అలకనంద అందుకోనుంది. ఈ అవార్డు దక్కడంపై కుటుంబ సభ్యులు, స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఐ

బంద్ సంపూర్ణం



కాళేశ్వరం: బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులకు నిరసనగా మహదేవపూర్‌లో శనివారం హిందూ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో బంద్ నిర్వహించారు. వ్యాపారస్తులు, హోటళ్లు, పాఠశాలలు, కాలేజీల యాజమాన్యాలు స్వచ్ఛందంగా బంద్‌ను పాటించారు. ఈ కార్యక్రమంలో రాజేందర్, మనోజ్, ఐలయ్య, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో ఒకరి మృతి



రమేశ్(ఫైల్)

మహాముత్తారం: అనారోగ్యంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి.. మండల కేంద్రంలోని ఉపాధిహామీ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్‌గా విధులు నిర్వహిస్తున్న పుట్టల రమేశ్ (35) రెండు రోజుల క్రితం బీపీ పెరిగి కిందపడటంతో కుటుంబసభ్యులు ముందుగా జిల్లా కేంద్రంలోని వంద పడకల ఆస్పత్రికి తరలించారు. అక్కడ వైద్యుల సూచనల మేరకు మెరుగైన వైద్యంకోసం వరంగల్ ఎంజీఎంకు తరలించారు. కాగా చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. మృతుడికి భార్యతోపాటు కూతురు ఉన్నారు.

చికిత్స పొందుతున్న వ్యక్తి..

మల్హర్: గడ్డి మందు తాగి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని పాత రుద్రారం గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. కొయ్యూరు ఎస్సై నరేష్ తెలిపిన వివరాల ప్రకారం పాత రుద్రారం గ్రామానికి చెందిన రాజేందర్ (42) కొడుకుకు ప్రమాదం జరగడంతో రెండు నెలల క్రితం ఆపరేషన్ చేశారు. అయిన కూడా కుమారుడి ఆరోగ్యం బాగు కాలేదు. ఆపరేష్‌నుకు అప్పులు సైతం చేశాడు. కుమారుడి ఆరోగ్యం బాగు కాకపోవడంతో మనస్థాపం చెందిన రాజేందర్ జీవితంపై విరక్తి చెంది ఈనెల 15న గడ్డి మందు తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు హనమకొండలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో శనివారం మృతి చెందినట్లు ఎస్సై తెలియజేశారు. మృతుడి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.



టేకుమట్ల: నిరసన తెలుపుతున్న వైద్య సిబ్బంది



చిట్యాలలో..



మొగుళ్లపల్లిలో..

నిందితులను కఠినంగా శిక్షించాలి

● జిల్లా వ్యాప్తంగా వైద్యుల నిరసన



కాటారం: పీహెచ్‌సీ ఎదుట నిరసన తెలుపుతున్న వైద్యులు, సిబ్బంది

టేకుమట్ల: కోల్‌కతాలో జూనియర్ వైద్య విద్యార్థినిపై హత్యాచార ఘటనను నిరసిస్తూ ఐఎంఏ పిలుపు మేరకు శనివారం మండలంలోని వెలిశాల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య బృందం ఓపీ సేవలను నిలిపేశారు. ఆస్పత్రి ప్రాంగణంలో నల్ల బ్యాడ్జీలు, ప్లకార్డులతో నిరసన తెలిపారు. అనంతరం వైద్యాధికారి ఆశాజ్యోతి మాట్లాడుతూ.. డ్యూటీలో ఉన్న వైద్య విద్యార్థిపై హత్యాచార ఘటన దారుణమని నిందితులను కఠినంగా శిక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మధురిమ, హెచ్ఈఓ జమాలుద్దీన్, స్టాఫ్ నర్సు చిత్ర, కాంచన, ఆశ కార్యకర్తలు పద్మ, రాజేశ్వరీ, కిష్టస్వామి, సారయ్య తదితరులు ఉన్నారు.

కాటారం: వైద్య విద్యార్థినిపై జరిగిన అమానుష ఘటనను నిరసిస్తూ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ పిలుపు మేరకు మండలంలోని ప్రభుత్వ, ప్రైవేలు వైద్యులు, ఆస్పత్రులు బంద్ పాటించాయి. ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్యులు, సిబ్బంది విధులను బహిష్కరించారు. అత్యవసర సేవలు మినహా ఓపీ సేవలను నిలిపివేశారు. వైద్యులు, సిబ్బంది నల్లబ్యాడ్జీలు ధరించి ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం ఎదుట ప్ల కార్డులతో నిరసన తెలిపారు. మండలంలో వైద్య సేవలు నిలిచిపోవడంతో రోగులు ఇబ్బందులు పడ్డారు. ఈ నిరసన కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యులు మౌనిక, తిరుపతి, ప్రియాంక, హెచ్ఈఓ తిరుపతి, ప్రైవేటు ఆస్పత్రుల యజమానులు వెన్నపురెడ్డి సురేశ్, శ్రీనివాస్, కుమారస్వామి, కనకరాజు, రమేశ్, సమ్మయ్య పాల్గొన్నారు.

చిట్యాల: పశ్చిమబెంగాల్‌లో మహిళ డాక్టర్‌పై జరిగిన హత్యాచారాన్ని నిరసిస్తూ మండలంలోని ఒడితల పీహెచ్‌సీ, మండల కేంద్రంలోని సివిల్ ఆస్పత్రి డాక్టర్లు, సిబ్బంది నల్లబ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. దీంతో సాధారణ వైద్య సేవలు నిలిచిపోయాయి. ఆస్పత్రికి వచ్చిన చిట్యాల, మొగుళ్లపల్లి, టేకుమట్ల మండలాల నుంచి వచ్చిన రోగులు డాక్టర్లు సమ్మె చేస్తున్న విషయం తెలుసుకుని ఇంటికి వెనుతిరిగిపోయారు. కాగా, మండలంలోని ఓ గ్రామానికి చెందిన మహిళ పురుగుల మందు తాగడంతో అత్యవసర వైద్య సేవలు అందించారు. నిరసన కార్యక్రమంలో సివిల్ ఆస్పత్రి ఇన్‌చార్జి సూపరింటెండెంట్ శ్రీకాంత్, ఒడితల పీహెచ్‌సీ వైద్యాధికారి మౌనిక, డాక్టర్లు ప్రశాంతి, అఖీల, హెడ్ సిస్టర్ విజయకుమారి, సిబ్బంది కల్యాణ్, కిరణ్, అనిత, శ్రావ్య, సింధు, రాధ పాల్గొన్నారు.

కాటారం: కోల్‌కత్తాలో వైద్య విద్యార్థినిపై జరిగిన అఘాయిత్యాన్ని ఖండిస్తూ మండలంలో ప్రభుత్వ, ప్రైవేటు వైద్యులు బంద్ పాటించారు. ఆస్పత్రుల్లో అత్యవసర సేవలు మినహా ఓపీ సేవలు కొనసాగించలేదు. దీంతో రోగులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మండలంలోని గుమ్మాళ్లపల్లికి చెందిన వెంకటస్వామి అనే రైతు పొలం పనులు చేస్తుండగా తేలు కుట్టడంతో మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకురాగా అత్యవసర చికిత్స కింద భావించి చికిత్సనందించారు.

మల్హర్: మండల కేంద్రం తాడిచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, వివిధ సబ్ సెంటర్‌ల్లో వైద్య సిబ్బంది శనివారం నల్లా బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కోల్‌కత్తలో హత్యచార ఘటనలో నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అత్యవసర సేవలు మినహ ఇతర వైద్య సేవలను పూర్తిగా నిలిపి వేసి నిరసన వ్యక్తం చేశారు.

కాళేశ్వరం: పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోని వైద్యురాలిపై జరిగిన అత్యాచారం, హత్య ఘటనను నిరసనగా శనివారం మహదేవపూర్ ఆస్పత్రిలో ఔట్ పేషెంట్ సేవలను నిలిపివేశారు. ఈ సందర్భంగా ఆస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ గంట చంద్రశేఖర్ మాట్లాడుతూ.. వైద్య ఆరోగ్య డాక్టర్లు, సిబ్బందిపై జరుగుతున్న దాడులను ఖండించారు. ఆస్పత్రి నుంచి శ్రీపాదరావు చౌక్ వరకు ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి, ప్లకార్డులు చేతపట్టుకొని నినాదాలు చేస్తూ, ర్యాలీ నిర్వహించారు. డాక్టర్ విద్యావతి నర్సింగ్ ఆఫీసర్స్ వినాయకుమారి, బాలమణి, స్రవంతి, వెన్నెల, సమత, విజయలక్ష్మి, తరుణ్, శానిటేషన్ సూపర్వైజర్ రాజబాబు, లేబరేటరీ టెక్నీషియన్లు అన్నపూర్ణ, శ్రీనివాస్, టెక్నీషియన్ శ్రీనివాస్, రమేష్, మజీద్ పాల్గొన్నారు.

రేగొండ: కోల్‌కత్తాలో వైద్యురాలిపై జరిగిన అత్యాచారం, హత్య ఘటనకు నిరసనగా మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు, వైద్య సిబ్బంది విధులు బహిష్కరించి శనివారం నల్ల బ్యాడ్జీలు ధరించి తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు విష్ణు, చందన, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మహాముత్తారం: కోల్‌కత్తలో వైద్యురాలిపై జరిగిన ఘటనపై మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య వైద్యసిబ్బంది విధులు బహిష్కరించి నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మమత, సీహెచ్ఓ విద్యాసాగర్, హెల్త్‌సూపర్‌వైజర్ రమాదేవి, ఫార్మసిస్టు భాగ్యలక్ష్మి, ల్యాబ్‌టెక్నిష్యన్ మార్తండరావు, డీఈఓ సుమన్, రమాదేవి, ఏఎన్ఎమ్ సరోజన తదితరుతు పాల్గొన్నారు.

మొగుళ్లపల్లిలో..

మొగుళ్లపల్లి: కోల్‌కత్తాలో వైద్యురాలిపై జరిగిన సంఘటనకు నిరసనగా మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం వైద్యసిబ్బంది నల్లబ్యాడ్జీలు ధరించి నిరసనను తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ నాగరాణి, పల్లె దవాఖాన వైద్యాధికారి డాక్టర్ సంధ్య, స్టాఫ్ నర్లు సరిత, కల్పన, హెల్త్ అసిస్టెంట్ భిక్షపతి పాల్గొన్నారు.

ఇబ్బంది పడిన రోగులు



ఆస్పత్రి ఎదుట బెంచ్‌పై పడుకున్న లక్ష్మి

చిట్యాల: వైద్య సిబ్బంది నిరసనతో పలు చోట్ల రోగులు ఇబ్బంది పడ్డారు. మొగుళ్లపల్లి మండలం ములకలపల్లి గ్రామానికి చెందిన దండవేన లక్ష్మికి రెండు రోజుల నుంచి జ్వరంతో పాటు విరేచనాలతో బాధపడుతూ శనివారం చిట్యాల సివిల్ ఆస్పత్రికి వచ్చింది. ఇక్కడ డాక్టర్లు సమ్మె చేస్తున్న విషయం తనకు తెల్వదని తనకు ఓపిక లేదని వాపోయింది. కాగా, డాక్టర్లు ఆమెకు వైద్య సేవలు అందించక పోవడంతో కొద్ది సేపు అక్కడే పడుకోని ఇంటికి వెళ్లిపోయింది.

మహదేవపూర్‌లో ఎమర్జెన్సీ సేవలు



పాము కాటువేసిన వ్యక్తిని పరీక్షిస్తున్న వైద్యుడు

కాళేశ్వరం: ఐఎంఏ పిలుపు మేరకు ఓపీ సేవలు నిలిపివేసిన వైద్యులు ఎమర్జెన్సీ సేవలను శనివారం యథావిధిగా అందించారు. మల్హర్ మండలం కొయ్యూర్ సమీపంలోని శాలపల్లికి చెందిన బొమ్మన సమ్మయ్య(50) అనే వ్యక్తిని పాము కాటువేసింది. మహదేవపూర్ ప్రభుత్వ వైద్యశాలలో రావడంతో సూపరిటెండెంట్ గంట చంద్రశేఖర్ పరీక్షించారు. మహదేవపూర్ మండలానికి చెందిన ఓ వ్యక్తి మూత్రం ఆగిపోగా వైద్య పరీక్షలు చేశారు. అన్వీత్ అనే మూడు సంవత్సరాలు బాలుడిపై కోతి దాడి చేయగా చికిత్స అందించాడు.



మల్హర్: ఆస్పత్రి ఎదుట నినాదాలు చేస్తున్న వైద్య సిబ్బంది



మహదేవపూర్‌లో..



మహాముత్తారంలో..



రేగొండలో..

అనుచిత వ్యాఖ్యలు సరికాదు



సమావేశంలో మాట్లాడుతున్న సమ్మయ్య

మల్హర్: పెద్దపల్లి జిల్లా మంథని సివిల్ ఆస్పత్రిలో కాంట్రాక్ట్ వర్కర్‌గా పనిచేస్తున్న పూర్ణిమపై ఆస్పత్రి సూపరింటెండెంట్ రాజశేఖర్ అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని నాయీ బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు విజయగిరి సమ్మయ్య అన్నారు. మండలంలోని కొయ్యూరులో ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సమ్మయ్య మాట్లాడారు. నాయీ బ్రాహ్మణ కులానికి చెందిన పూర్ణిమ సివిల్ ఆస్పత్రిలో కాంట్రాక్ట వర్కర్‌గా పనిచేస్తుదన్నారు. కాగా, స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ముగిసిన అనంతరం ఆస్పత్రిలో అందరూ ఉద్యోగస్తులు ఉండగా కాంట్రాక్ట్ వర్కర్‌గా పనిచేస్తున్న పూర్ణిమపై అనుచిత వ్యాఖ్యాలు చేశారని ఆరోపించారు. స్వతంత్ర దినోత్సవం రోజే మహిళను అవమానించారని విమర్శించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రాజశేఖర్‌ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయీ బ్రాహ్మణ సంఘం మండల ప్రధాన కార్యదర్శి అడ్డూరు తిరుపతి, మండల కార్యవర్గ సభ్యులు నరేష్ కుమార్, రమేష్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

వేంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు



పూజల్లో పాల్గొన్న భక్తులు

చిట్యాల: మండలంలోని జూకల్ గ్రామంలోని వేంకటేశ్వర స్వామి దేవాలయంలో శ్రావణమాసం రెండవ శనివారం సందర్భంగా భక్తులు అభిషేకాలు, కుంకుమ అర్చన పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ దాత పోలోజు సత్యనారాయణ, ఆలయ కమిటీ అధ్యక్షుడు దొంతి రాంరెడ్డి, అవంచ మొగిలి దంపతులు పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అవంచ శేఖర్, చిదిరాల సమ్మిరెడ్డి, తాటిపల్లి సత్యనారాయణ, నల్ల ధర్మారెడ్డి, కుసుంభ రాజేశ్వర్‌రావు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి



వాజేడు: మాట్లాడుతున్న ఎస్సై కృష్ణప్రసాద్



ఏటూరునాగారం: అవగాహన కల్పిస్తున్న ఎస్సై తాజొద్దీన్

వాజేడు: ప్రతి ఒక్కరూ మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని పేరూరు ఎస్సై గుర్రం కృష్ణ ప్రసాద్ అన్నారు. మండల పరిధిలోని ధర్మవరం గ్రామంలో శనివారం యాంటీ డ్రగ్ క్యాంపెయిన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై గ్రామస్తులతో మాట్లాడుతూ.. గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా పోరాడుదామని అన్నారు. మత్తు పదార్థాల గురించి తెలిస్తే 87126 70120 నంబర్‌కు సమాచారం ఇవ్వాలన్నారు. అనంతరం డ్రగ్స్ సమాచారం 'మాకు-నగదు బహుమతి మీకు' పోస్టర్లను ఆవిష్కరించారు. పోలీసులు గోడలకు కరపత్రాలను అతికించారు. పోలీసు సిబ్బంది ఉన్నారు.

ఏటూరునాగారం: మావోయిస్టుల ఆచూకీ తెలిస్తే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్సై తాజొద్దీన్ తెలిపారు. శనివారం మండలంలోని చింతలమోరి గొత్తికోయగూడాన్ని ఎస్సై సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. ఎలాంటి సమస్యలున్న తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. మాదకద్రవ్యాలను ఎవరూ కూడా ఉపయోగించరాదన్నారు. ఎవరైనా విక్రయాలకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయన్నారు. మత్తు పదార్థాలకు బానిస కావొద్దని తెలిపారు. మత్తు పదార్థాలు విక్రయిస్తు చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్, సీఆర్పీఎఫ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ముందస్తు రాఖీ వేడుకలు



రేగొండ: విద్యార్థులకు రాఖీ కడుతున్న విద్యార్థినులు



కాటారంలో..

చిట్యాల: మండలంలోని పలు పాఠశాలల్లో ఏబీవీపీ ఆధ్వర్యంలో శనివారం ముందస్తుగా రాఖీ వేడుకలు నిర్వహించారు. అలాగే తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ హేమ కార్యాలయ సిబ్బందికి, ఏబీవీపీ నాయకులకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ వర్కింగ్ కమిటీ సభ్యుడు వెల్పుల రాజ్‌కుమార్, నాయకులు నగేష్, శశి, తదితరులు పాల్గొన్నారు.

కాటారం: మండల కేంద్రంలోని ఆదర్శ హై స్కూల్‌లో ముందస్తు రక్షాబంధన్ వేడుకలు శనివారం నిర్వహించారు. విద్యార్థినులు విద్యార్థులకు రాఖీలు కట్టి ఒకరికి ఒకరు స్వీట్లు తినిపించుకొని ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ జనగామ కరుణాకర్‌రావు మాట్లాడుతూ.. అన్నా చెల్లెలు, అక్క తమ్ముళ్ల ఆత్మీయతకు రాఖీ పండుగ ప్రతీకగా నిలుస్తుందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ జనగామ కార్తీక్‌రావు, ప్రిన్సిపాల్ కృషిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మల్హర్: మండలంలోని తాడిచర్ల సాయివాణి విద్యానికేతన్ పాఠశాలలో శనివారం ముందస్తు రాఖీ పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ సంపత్‌రావు ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల సమక్షంలో విద్యార్థినులు పాఠశాలలోని తోటి విద్యార్థులకు రాఖీలు కట్టారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రేగొండ: మండల కేంద్రంలోని వాణి విద్యానికేతన్ ఉన్నత పాఠశాలలో శనివారం ముందస్తుగా రక్షాబంధన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు రజిన్ కుమార్ మాట్లాడుతూ.. అన్నాచెల్లెల్లు, అక్కతమ్ముళ్ల ఆత్మీయ బంధానికి ప్రతిక రాఖీ పండగ అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు రమేష్, రాజు, సుమన్, దేవేందర్, మధు, రవీందర్, ఐలయ్య, మాలత, రాధిక, ఉజ్వల. శంశాక అబీదా విద్యార్థులు పాల్గొన్నారు.

మొగుళ్లపల్లి: మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ముందస్తు రక్షాబంధన్ వేడుకలను ఆర్ఎస్ఎస్ నాయకులు, ఆయా పాఠశాలల్లో విద్యార్థులు శనివారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థినిలచే విద్యార్థులకు రాఖీలు కట్టించారు.



చిట్యాల: ఏబీవీపీ నాయకుడికి రాఖీ కడుతున్న తహసీల్దార్ హేమ



మల్హర్‌లో..



మొగుళ్లపల్లి: మొట్లపల్లిలో..

'ఐటీడీఏ డీడీ పోచంపై చర్య తీసుకోవాలి'

ఏటూరునాగారం: ఐటీడీఏ డిప్యూటీ డైరెక్టర్ పోచంపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర నాయకుడు గొప్ప సమ్మరావు డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఐటీడీఏ కార్యాలయంలో ఇన్‌వార్డ్‌లో శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన సంక్షేమ శాఖ బదిలీలు, పదోన్నతులకు సంబంధించిన విషయంలో ఉపాధ్యాయుల సమన్వయ సమావేశం నిర్వహించలేదన్నారు. ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులన్నీ చూపించలేదని తెలిపారు. చూపించిన ఖాళీలను ఆన్లైన్లో పొందుపరచకుండా బ్లాక్ చేశారని దీనివల్ల సీనియార్టీ ఉపాధ్యాయులకు నష్టం జరిగిందన్నారు. గిరిజన సంక్షేమ శాఖలో పదోన్నతులు బదిలీలు పారదర్శకంగా నిర్వహించకపోవడం వల్ల ఉపాధ్యాయులకు తీవ్రమైన అన్యాయం జరిగిందన్నారు. దీనికి బాధ్యులైన డిప్యూటీ డైరెక్టర్ ఏటూరునాగారం పోచంను క్రమశిక్షణ శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.